# సంఘ అభివృద్ధికి సూత్రాలు

# (4:7-16)

పరిస్థితులను బట్టి అనేక సార్లు మేలని మనకు తోచిన అభిప్రాయాలను బట్టి నడుస్తాం. అయితే మన అభిప్రాయాలే జీవిత సూత్రాలు కానేరవు. జీవిత సూత్రాలు వచ్చి మన అభిప్రాయాలకు భిన్నంగా నిలిచినప్పుడు, అభిప్రాయాలను మాని సూత్రాలను అనుసరించవలసి ఉంటుంది. సముద్రంలో నడిచే ఓడలకు నావికుని అనుభవం, అభిప్రాయం సహాయపడుతుంది. ఓడలు తీరాన్ని చేరే సమయంలో – అతని అనుభవం కంటె తీరంనుండి పడే లైట్‌హౌస్ యొక్క వెలుగు దానికి సంబంధించిన సూత్రాన్ని యిస్తుంది.

సూత్రాలు అని మనం యిక్కడ పిలిచే వాటికి లైట్‌హౌస్ ప్రాతినిధ్యం యియ్యవచ్చు. లైట్‌హౌస్‌లాటి సూత్రాలు బైబిల్లో అనేకాలున్నాయి. అవి ఎన్నటికి మారవు. అవి సంపూర్ణమైనవి. అవి నిన్న సత్యమై నిలిచాయి, నేడు సత్యంగా ఉన్నాయి, రేపు సత్యంగా ఉంటాయి.

ఒక పురుషుడు, ఒక స్త్రీ జీవిత కాలానికి అనే సూత్రం వంటి, వివాహ విషయంలో లైట్‌హౌస్ సూత్రాలవంటి దాన్ని బైబిలు యిస్తుంది (రోమా 7:1-3). పిల్లలను ప్రభువు వద్దకు నడిపించేలా పెంచడంవంటి లైట్‌హౌస్ సూత్రాలను అది తల్లిదండ్రులకు యిస్తుంది (6:4). పిల్లలకు (6:1-3), ఉద్యోగంలో పెట్టుకున్నవారికి, ఉద్యోగం చేసేవారికి (6:5-9), డబ్బును హేండిల్ చేయడానికి (1 తిమోతి 6:9, 10), ప్లాన్స్ (ఏర్పాట్లు) చేసికొనడం (యాకోబు 4:13-15), జీవితమంతటికి (2 పేతురు 1:3) కూడా అది లైట్‌హౌస్ సూత్రాలనిస్తుంది.

సంఘంకొరకు కూడా క్రొత్త నిబంధన లైట్‌హౌస్ సూత్రాలనిస్తుంది. ఎఫెసీ పత్రికలో వాటిలో కొన్ని ఉన్నాయి. దేవుడు యివ్వగోరిన ఆత్మ సంబంధమైన ఆశీర్వాదములన్నియు క్రీస్తులో ఉన్నాయి (1:3). క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్నాడు (1:22). ఆ సంఘము ఆయన శరీరము (1:23). విశ్వాసం ద్వారా కృపచేతనే మనం రక్షింపబడినవారమై యున్నాం (2:8). ఒక్క శరీరంలో మనము సాటి అవయవములమై ఉన్నాం (3:6). శరీరమొక్కటే ఆత్మయు ఒక్కడే; నిరీక్షణ ఒక్కటే, ప్రభువు ఒక్కడే, బాప్తిస్మమొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే (4:4-6).

4:7లో ఆరంభమై, సంఘపు ఎదుగుదలను గూర్చిన లేఖన భాగాన్ని మనం కనుగొనగలం. సంఘ అభివృద్ధిని – వెంటాడడంలో మనకు సహాయపడే కొన్ని లైట్‌హౌస్ సూత్రాలను అది యిస్తుంది.

## సంఘ అభివృద్ధికి చాలని సూత్రాలు

బైబిలు సూత్రాలను మనం పరిశీలించక ముందు, సంఘ అభివృద్ధికి సాధారణంగా అంగీకరింపబడిన ఈ క్రింది సూత్రాలను ఆలోచించి చూద్దాం. అవి సహాయం చేయగలిగినవై ఉన్నప్పటికి, అవి మితిమించి అధికంగా నొక్కి చెప్పబడ్డాయి. వాటికి అవే చాలనివైయుంటాయి.

1. "మనం బాగా ప్లాన్ చేసి నవీన కార్యక్రమాలను ఆచరణలో పెట్టినట్టయితే, సంఘ అభివృద్ధి జరుగుతుంది." సంఘ అభివృద్ధికి ఏమి పనులు చేయాలో అనేదాన్ని గురించి పుస్తకాలే వ్రాయబడ్డాయి. దర్శించడం, అమ్మకాలు జరపడం, ప్రసంగించడం, బైబిలు స్కూలు, యింకా ఆయా కార్యాలు చేయడం అవసరమని చెప్పబడింది. సంఘ అభివృద్ధిని గూర్చిన పుస్తకాలతో పాటు, జయప్రదమైన సంఘాలు తరచుగా పరిశీలించ బడ్డాయి. సంఘ నాయకులు జయప్రదమైన స్థానిక సంఘాలను దర్శించినవారు సరిగా చేస్తున్న కార్యాలేవో కనుగొనడానికి ప్రయత్నిస్తారు. పుస్తకాలు, టేపులు కొంటారు, సెమినార్లకు వెళ్లతారు, తిరిగి యింటికి వెళ్లి స్థానిక సంఘం ఎలా అభివృద్ధి చెందాలో తమ చేతిలో ప్లాన్ కలిగియుంటారు.

2. "బాగుగా తర్ఫీదుపొందిన, వృత్తిగా పని చేసే సేవకులను ఉంచినప్పుడు సంఘ అభివృద్ధి జరుగుతుంది." ఎక్కువమంది పనివారిని నియమించుకునే కాలంలో మనం ఉన్నాం. ప్రసంగించే సేవకులు, యువక సేవకులు, కుటుంబ సేవకులు, విద్యా సేవకులు, ఒంటరిగాళ్ల సేవకులులాటి అనేకమంది ఉన్నారు. పనివారు ఎంత చాకశక్యంగా ఉంటే, సంఘం అంతగా అభివృద్ధి చెందుతుందని నిరీక్షింపబడుతుంది.

3. "సంఘ కార్యక్రమంలో తర్ఫీదు చేయబడిన ప్రతి వ్యక్తి పాల్గొనినప్పుడు సంఘ అభివృద్ధి జరుగుతుంది." ప్రతి సభ్యుడు పాల్గొనాలనేది సంఘ నాయకుల కోర్కె. ప్రజలకు తర్ఫీదు యిచ్చే ఆయా కార్యక్రమాల్లో వారు పెట్టబడాలి. ఇది సంఘ అభివృద్ధిని అధికం చేస్తుందని నిరీక్షింపబడుతుంది.

4. "సంఘం యొక్క హాజరు, చందా, సంఘం బాధ్యత వహించే కార్యకలాపాలవలన సంఘాభివృద్ధి కొలవేయవచ్చు." గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం సంఘం యొక్క హాజరు, చందా రెండంతలయ్యిందని సంఘ (బులిటన్) నోటీసులో చూచినప్పుడు, "అది ఎదుగుతున్న సంఘమని ప్రజలు గుర్తిస్తారు." కూడికలు, సెమినార్లు, రిట్రీటులు, వగైరాలు జరుగుతున్నప్పుడు సంఘం విరామం లేకుండా ఉందని మనం గమనిస్తాం. "అది అభివృద్ధి చెందుతుందని మనం తీర్మానిస్తాం."

ఈ నాల్గు సూత్రాలను నేడు సంఘ నాయకులు అనుసరిస్తున్నారు. ఈ నాల్గింటిలోను మచ్చుకు కొంత సత్యముంది. అయితే సంఘ అభివృద్ధికి ఈ నాల్గే చాలిన పద్ధతులు కావు.

## సంఘ అభివృద్ధికి లైట్‌హౌస్ సూత్రాలు

సంఘ అభివృద్ధికి సంబంధించి కొన్ని లైట్‌హౌస్ సూత్రాలను మనం పరిశీలిస్తూ

ఉండగా, పౌలు ఎఫెసీయులకు ఏమి వ్రాశాడో దాన్ని మనం చదువవలసి ఉంది:

> అయితే మనలో ప్రతివానికి క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణముచొప్పున కృప యియ్యబడెను. … మనమందరము విశ్వాసవిషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వముపొంది, సంపూర్ణపురుషులమగువరకు, అనగా క్రీస్తుకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను. అందువలన మనమికమీదట పసిపిల్లలమైయుండి, మనుష్యుల మాయోపాయములచేత వంచనతోను, తప్పు మార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడినవారమైనట్లుండక, ప్రేమ గలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము. ఆయన శిరస్సయి యున్నాడు, ఆయననుండి సర్వ శరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది (4:7-16).

**సూత్రం ఒకటి**

రక్షణకువలెనే, సంఘ అభివృద్ధియు కృపా ఏర్పాటయి ఉన్నది. “అయితే మనలో ప్రతివానికి క్రీస్తు అనుగ్రహించు వరము యొక్క పరిమాణము చొప్పున కృప యియ్యబడెను” (4:7). అక్కడ కృప యొక్క రక్షణ ఉంది (2:8), సామర్థ్యం కలిగించే కృప ఉందని ఈ వచనంలో పౌలు ప్రస్తావిస్తాడు. సామర్థ్యం కలుగజేయు కృప అంటే – ప్రత్యేకమైనదాన్ని దేవుని మహిమ నిమిత్తం చేయగల సామర్థ్యమైయుంది. రోమా 12:6లో పౌలు దీనిని తెలియజేశాడు: “మనకనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు కృపావరములు కలిగిన వారమై యున్నాము.” సంఘము యొక్క అభివృద్ధికి సామర్థ్యం కలిగించు కృప కీలకమై ఉంది. మన ప్లాన్లు, పన్నాగాలవలననే అభివృద్ధి కలుగదు. ప్రతి క్రైస్తవునికి క్రీస్తు అనుగ్రహించు కృపద్వారా జరుగుతుంది. ప్రతి వ్యక్తిని వరము కలిగినవానిగా చేస్తుంది.

దీని విషయంలో పాల్ స్టీవెన్ వ్రాసినదాన్ని నేను యిష్టపడతాను:

> క్రీస్తువలన ప్రతి సభ్యునికి కృప అనుగ్రహింపబడిందని, ప్రతి సభ్యుడును సన్మానించబడతాడని, ప్రతి పరిచర్యయు అభినందించబడుతుందని, క్రీస్తు కృప యొక్క వేరైన ప్రతి అనుభవము భద్రపరచబడుతుందని గుర్తించే సంఘమందు అట్టి వాతావరణం “మాకు నీవు అవసరం” అని సమాచారం అందించబడుతుంది.[1]

ప్రతి సభ్యుడును తప్పనిసరియై ఉంటాడు! తరువాత ప్రభువు దినాన స్థానిక సంఘాన్ని తిరిగి చూడు. దేవుని కృప యొక్క దృశ్యమయ్యే అనుభవాలచే చుట్టబడియున్నట్టుగా నిన్ను నీవు కనుగొంటావు. నమ్మకమైన క్రైస్తవులకు సమానమైన సంఖ్యలో అది నీకు గోచరిస్తుంది. సంఘము యొక్క అభివృద్ధికి, క్రైస్తవులకు అనుగ్రహింపబడిన సామర్థ్యపు

కృప ద్వారా అవసరమైన కృపను మరియు వరములను దేవుడు సరఫరా చేస్తాడు.

### రెండవ సూత్రం

తమకు అనుగ్రహింపబడిన కృపతో క్రైస్తవులందరు పరిచర్య చేసినప్పుడు సంఘం ఎదుగుదల కలుగుతుంది. తమ పెద్దలు, పరిచారకులు, సేవకుల పేర్లు వారి లెటర్ హెడ్‌పై స్థానిక సంఘాలు వేసికొంటూ ఉంటాయి. “సేవకులు” అనే దానిక్రింద పేర్కొనబడినవారు సాధారణంగా సువార్తికులైయుంటారు. ఇది తప్పుగా నడిపింపబడవచ్చు. స్థానిక సంఘం యొక్క సేవకులు వాస్తవానికి సభ్యులందరైయుంటారు. జీతం పుచ్చుకునే వారితో సహా, తక్కినవారు ఎంత సేవకులో నీవును అంతే సేవకుడవ్. నీవు క్రీస్తు కృప యొక్క సేవకుడవైయున్నావు.

4:16లో మనం యిలా చదువుతాం: “ఆయన శిరస్సయి యున్నాడు, ఆయననుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలముచేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది.” దేవుని పనియందు నిమగ్నులమయ్యేలా ప్రజలను ప్రోత్సహించడంలో నేను అనుసరించే విధానాన్ని తిరిగి పరిశీలించుకునేలా లేఖనం సవాలు విసురుతుంది. ఒక ప్రత్యేకమైన కార్యక్రమానికి సహాయం కావలసి వస్తే, ఆ పని చేయడానికి నేను ప్రజలను సమకూర్చుతాను. సేవ జరుగవలసిన పరిధులలో తగినవారిని ఉంచడానికి నేను ఎంతో కృషి చేసేవాడిని. నేను ఎల్లప్పుడు ఈ పంథానే ఉపయోగిస్తూ ఉంటాను. “ప్రభువు కొరకు పని చేయడంలో ఎక్కువగా నీవు ఏమి చేయగోరతావు అని వ్యక్తులను అడగడం శ్రేష్ఠమైన విధానమైయుంది. ఆయన నామం మహిమపరచబడడానికి నీవు ఏమి చేయాలని క్రీస్తు కోరుకుంటాడని నీకు తోస్తుంది? అది చేసేలా మేము నీకు సహాయపడతాం.”

సంఘములోని ప్రతి క్రైస్తవుడును కృప యొక్క సేవకుడైయుంటాడు. నీ పట్ల ఆయన మనస్సులో ఉన్న సేవను చేయడానికి క్రీస్తు ప్రభువు నిన్ను తన సంఘంలో ఉంచుకున్నాడు.

### మూడవ సూత్రం

సేవకొరకు ప్రజలను సిద్ధపరచడంలో నాయకులు పని కలిగియున్నప్పుడు సంఘ అభివృద్ధి జరుగుతుంది. ఈ విషయాన్ని గూర్చి పౌలు యిలా అన్నాడు,

> పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును ఆయన (క్రీస్తు) కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను (4:11, 12).

పౌలు యొక్క ఆదేశాలను తీసికొని క్లాసులకును, తర్ఫీదు కార్యక్రమములకును – సంఘంలో తన నైపుణ్యాలను వినియోగించేలా ప్రజలకు ఉపదేశిస్తాం. ఏదియెలాగున్నా, “సిద్ధపరచడం” అనే భావాన్ని యిది పరిమితి చేస్తుంది. పరిచర్యకొరకు ఒక వ్యక్తిలో

నైపుణ్యాన్ని పెంచడంతో సిద్ధపరచడం అనేది పని కలిగియుంది; అయితే దానికంటె ఎక్కువగా, శీలాన్ని, ఒక మనిషి యొక్క మనస్సును, హృదయాన్ని రూపుదిద్దడమని అది అర్థమిస్తుంది.

పరిచర్యకొరకు సిద్ధపరచడంలో ప్రభువైన యేసు సాటిలేనివాడు. ఆయన పన్నిద్దరిని ఏరుకొని, వారిని సిద్ధపరచడంలో మూడు సంవత్సరాలు గడిపాడు. కుష్ఠరోగులకు సేవ చేయడంలో పది మెట్లును కంఠత పెట్టుడని ప్రభువు వారిని కోరలేదు. సంఘ పరిపాలనను గూర్చి ఆయన వారికి ఎక్కడ నేర్పించింది కన్పించలేదు. దానికి బదులు ఆయన వారితో కాలం గడిపాడు. వారు ఆయన శక్తిని గాంచి, వారు తమ మోకాళ్లమీదికి ఒరిగారు. ఆయన ప్రార్థించడం వారు విన్నారు. వారు ప్రార్థించ నేర్పించబడ్డారు. దేవుని పిల్లలుగా ఎలా జీవించాలో ఆయన శిష్యులు తనతో కూడ ఉండి నేర్చుకున్నారు.

సంఘ నాయకులు ఈ మాదిరిని అనుసరించవలసి ఉంటుంది. యేసుతో కూడ ఉండి – అంటే, వాక్యమందును, ఆరాధనయందును, ప్రార్థనయందును – కాలం గడుపుతూ దేవుని పిల్లలుగా ఎలా బ్రదకాలో క్రైస్తవులు నేర్చుకుంటారు. ఆరాధింప కూడే సంఘాలు దేవునికొరకు ఆకలి దప్పులు కలవారిలా చేయబడాలి. మన మనస్సులు నూతనమగుట వలన రూపాంతరం పొందేలా దేవుని వాక్యపు ఆదేశాలు మనకు కావాలి. ఇతర క్రైస్తవులతో మనం అన్యోన్యత కలిగియుండి శ్రద్ధ చూపాలి. క్రైస్తవులు సేవకుని హృదయాన్ని, యేసు యొక్క ఆత్మను వృద్ధి చేసుకొనడానికి అవసరమైన జీవిత విధానంతో నాయకులు వారిని సిద్ధపరచవలసిందిగా ప్రభువు వారికి పిలుపునిచ్చాడు.

### నాల్గవ సూత్రం

దేవుని దృష్టిలో కన్పించే పరిపక్వంతో సంఘ అభివృద్ధి కొలవబడుతుంది. "క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి" పొందేలా దేవుని ప్రజలు సేవా పనులకొరకు సిద్ధపరచబడతారు (4:12). "మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులగువరకు" యిది జరగాలని పౌలు పిలుపునిచ్చాడు (4:13). శరీర క్షేమాభివృద్ధి యొక్క విధానాన్ని ప్రస్తావించుతూ దాన్ని తిరిగి నొక్కి పలుకుతున్నాడు (4:15) మరియు తనకు తాను వృద్ధి చేసికొనుటను గూర్చియు నొక్కి చెప్పాడు (4:16). పౌలు యొక్క రచనలలో సంపూర్ణత అనే భావన వ్యాపించింది.

దేవుని దృష్టిలో సంఘం యొక్క అభివృద్ధి, సంఖ్య కాదు సంపూర్ణులు కావాలి. ఆయన గుర్తించే ఒకరి రూపంకొరకు దేవుడు మన హృదయాల్లో చూస్తాడు. ఆయన కుమారుని యొక్క రూపం మనలో ఏర్పడనారంభించిందేమో ఆయన చూడ నిరీక్షిస్తాడు. క్రీస్తు యొక్క మనస్సు మనం కలిగియుండాలని ఆయన కోరుకుంటాడు.

## ముగింపు

సంఘం యొక్క అభివృద్ధికి లైట్‌హౌస్‌వంటి నాల్గు సూత్రాలను మనం పరిశీలించాం. వీటికి మనం అనుకూలపరచుకున్నట్టయితే, మన స్థానిక సంఘం వృద్ధిచెందుతున్నట్టు

దేవుడు చూస్తాడు.

వ్యక్తిగా నీ సంగతి ఏమి? నీవు ఏ స్థానిక సంఘంలో సభ్యుడవో అక్కడ నిన్ను నీవు ఒక వరముగా సమర్పించుకుంటున్నావా? ఇతరులతో నీవు పంచుకోవలసిన క్రీస్తు యొక్క కృపను నీవు నీతో మోసికొని వెళ్లుతున్నావు. ఆ కృపలో నీవు నమ్మకమైన సేవకుడవుగా ఉన్నావా?

కార్యక్రమాల్లో, నాయకులు ఖాళీలను పూరించేవారుగా ఉంటారు, లేక వ్యక్తులకున్న ప్రత్యేకమైన తలాంతులను సంఘానికి యిచ్చేలా నీవు సహాయపడుతున్నావా? సేవకుని హృదయాలు, తత్వాలు ప్రజలలో కలిగించే వాతావరణాన్ని నీవు ప్రోత్సహించుతున్నావా?

సంపూర్ణులం కావాలనే గురి మన ప్రతి ఒక్కరి మనస్సులో నిలుపుకున్నామా? క్రీస్తు యొక్క మనస్సు కలిగియుండ వెదకుతున్నామా? నా వంతు నేను చేసి, నీ వంతు నీవు చేసి, నాయకుల వంతు నాయకులు చేసినట్టయితే, దేవుని నామం మహిమపరచ బడేలా సంఘం వృద్ధిచెందుతుందని క్రీస్తు ప్రభువు మనకు అభయమిస్తున్నాడు.

---

సూచనలు

[1]R. Paul Stevens, *Liberating the Laity: Equipping All the Saints for Ministry* (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1985), 30.